# వరద ప్రభావిత ప్రాంతాలలో పూర్తిస్థాయి రక్షణ చర్యలు



2 లో..

**ప్రత్యేక అధికారి హనుమంతరావు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

జిల్లాలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడిన వరద ప్రభావిత ప్రాంతాలలో పూర్తిస్థాయి రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సంచాలకులు హనుమంతరావు అన్నారు.


# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 30 జులై 2023 8 పేజీలు


## సీజనల్ వ్యాధులతో జర...

# జాగ్రత్త



వివరాలు 2 లో..

- ▶▶ చల్లగా ఉండే వాతావరణం సూక్ష్మజీవుల పెరుగుదలకు అనుకూలం
- ▶▶ వర్షాకాలం అంటువ్యాధులకు, వైరస్ ఫీవర్లకి కేరాఫ్ అడ్రస్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

వర్షాకాలం వచ్చేసింది...!వాన తనతో కొంత హాయిని, కొంత చిరాకు, కొంత అనారోగ్యాన్ని కూడా తీసుకొస్తుంది. వారం రోజుల నుంచి వాతావరణ పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. వానాకాలంలోకి ప్రవేశించేముందు రకరకాల వ్యాధులు దాడి చేస్తాయి. వాతావరణం చల్లగా ఉండటంతో సూక్ష్మజీవుల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుంది. మరి ఈ కాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకొవాలో అనుసరించవలసిన ఆహరపు అలవాట్లు ఎమిటో, డాక్టర్లు ఎలాంటి సలహాలు, సుచనలు చేసి ఉన్నారో గమనిద్దాం. త్రాగునీరు కలుషితం అవడం వల్ల డిహైడ్రేషన్, దోమల బెడద ఎక్కువగా ఉండటం వల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, ఇన్ఫ్లుఎంజా, ఇవి ఎక్కువగా దాడి చేస్తాయని చెబుతున్నారు. పర్యావరణంలో అంటూ బ్యాక్టీరియా వైరస్ల కారణంగా అంటు వ్యాధులు, వైరల్ ఫీవర్లు ఎక్కువగా ప్రబలుతాయి. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో 70శాతం వరకు వీటిని నిరోధించే శక్తి మన చేతు ల్లోనే ఉంది.



వివరాలు 2 లో..

## రైతు భీమా-కుటుంబానికి...



# భీమా



- అన్నదాత మరణిస్తే రూ. 5 లక్షల సాయం
- రైతులకు భారం కాకుండా ప్రభుత్వమే ప్రీమియం చెల్లింపు
- రైతు భీమా దరఖాస్తుకు ఆగస్టు 5 చివరి తేది
- పట్టాపాసు పుస్తకం, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలిస్తే చాలు
- ఒక్కో రైతుకు రూ. 5 లక్షల ఇన్సూరెన్స్
- ఇప్పటి వరకు మండలంలో 168 మందికి లబ్ది

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :

రైతు భీమా పథకానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో దరఖాస్తు చేసుకోని వారు, కొత్తగా పట్టా పాసుపుస్తకాలు పొందిన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. భూమి పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను సంబంధిత ఏఈఓలకు అందజేయాలి. ఈనెల 10వ తేదీ నుండి దరఖాస్తు స్వీకరిస్తుండగా ఆగస్టు 5వ తేదీ వరకు గడువు విధించారు.

## భారీ వర్షాలకు జరిగిన నష్టంపై....

# సమీక్షా సమావేశం

బాల్క సుమన్, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



2లో...

- చాలా వరకు విద్యుత్ లైన్లను, రోడ్లను పునరుద్ధరణ
- నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్
- రాష్ట్రంలో జరిగే అభివృద్ధి ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సంబంధించి చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, అడిషనల్ కలెక్టర్ రాహుల్, జె.సి మోతిలాల్‌తో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదనంతరం చెన్నూర్ పట్టణంలోని మరమ్మత్తులు పూర్తి చేసుకున్న .....

## తెలంగాణ ఆర్టీసీలో....

# కొత్త పథకం

రూ. 50కే 30 కిలోమీటర్ల దూరం ప్రయాణం

6లో...

**ఆదాయాన్ని పెంచుకునేందుకు ఆర్‌టిసి అధికారుల చర్యలు**

ఉమ్మడి ఆదిలాబాద్ ప్రభాతవార్త

ఆదాయాన్ని పెంచుకునేందుకు టిఎస్ఆర్‌టిసి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఇప్పటికే పలువురికి ఉచిత బస్‌పాస్‌లు, కొందరికి రాయితీపై బస్సుల్లో ప్రయాణించేందుకు సౌకర్యాలు కల్పించారు.



# రైతు భీమా, కుటుంబానికి ధీమా

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** కాగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ భీమా పథకం రైతు కుటుంబాలకు ఎంతో ధీమా ఇస్తుంది. ఏదైనా ప్రభుత్వ పథకం అందాలంటే పలుకుబడి ఉన్న వారికి ఆశ్రయించడమో, దళారులను నమ్ముకోవడమో వంటివి లేకుండా దీన్ని అమలు చేస్తున్నారు. ఏదైనా కారణంతో రైతు మరణిస్తే పది రోజుల్లో బాధిత కుటుంబానికి (నామినీ) రూ. 5 లక్షలు అంజదేస్తున్నారు. గతంలో రైతులు మరణిస్తే వారి కుటుంబాలకు ఎలాంటి భరోసా ఉండేది కాదు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ఎంతో మందికి అండగా నిలుస్తోంది.

**అంతా పారదర్శకంగా.....**

రాష్ట్ర ప్రభుత్వం 2018 ఆగస్టు 15వ తేదీ నుండి రైతు భీమా పథకాన్ని అమలు చేస్తోంది. 18 నుంచి 59 ఏళ్లలోపు వయసు ఉన్న రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి బాడ్లు అందజేశారు. రైతులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వమే ఎల్ఐసీకి ప్రీమియం సొమ్ము చెల్లిస్తోంది. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కఠిన నిబంధనలు విధించడంతో ఎలాంటి అవకతవకలు లేకుండా భీమా పథకంలో రైతుల పేర్ల నమోదు మొదలు రైతు మరణిస్తే బాధిత కుటుంబానికి భీమా సొమ్ము 10 రోజుల్లో అందేలా పారదర్శకత పాటిస్తున్నారు. రైతు మరణం ప్రమాదమా, సహజమరణమా అని చూడకుండా చనిపోయిన 10 రోజుల్లోనే నామినీ యొక్క బ్యాంకు ఖాతాల్లో రూ. 5 లక్షల భీమా సొమ్మును జమ చేస్తున్నారు.

**దరఖాస్తుకు అర్హతలు..**



నూతనంగా పట్టాలు పొందిన రైతులు వ్యవసాయ శాఖ అధికారుల వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే ప్రారంభమైన ఈ ప్రక్రియ ఆగస్టు 5వ తేదీలోపు అప్లికేషన్ పెట్టుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. కొత్తవారితో పాటు... ఇప్పటి వరకు ఆర్టీ పెట్టుకోని వారు దరఖాస్తు చేసుకోవచ్చు. అంతే కాకుండా నామినీ పేర్లు మార్చుకోవడానికి వెసులుబాటు కల్పించింది. రైతుకు చెందిన పొలానికి సంబంధించిన పట్టాపాసు పుస్తకం కలిగి ఉండాలి. ఆధార్ కార్డులో 18 నుండి 59లోపు వయస్సు కలిగి ఉండాలి. ఈ ఏడాది జూన్ 18 వరకు పట్టా పాసుపుస్తకం పొందిన రైతులు మాత్రమే అర్హులు, ఎన్ని చోట్ల భూమి ఉన్నా భీమాకు మాత్రం ఒక చోటనే అర్హులు. సంబంధిత రైతులు వారే స్వయంగా వెళ్లి దరఖాస్తు అందజేయాలి. పట్టా పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్‌లతో ఆగస్టు 5లోగా అందజేయాలి.

**గడువుదాడితే ఏడాది ఆగాల్సిందే..**

భీమా పథకంలో పేరు నమోదుకు విధించిన గడువులోపు దరఖాస్తు చేసుకోకపోతే భీమా కోసం ఏడాది ఆగాల్సి ఉంటుంది. రైతు భీమా పథకం ప్రారంభించిన మొదటి రెండేళ్లపాటు ఎప్పుకప్పుడు దరఖాస్తులు స్వీకరించి పేర్లను నమోదు చేశారు. ఏటా వానాకాలంలో మాత్రమే నిర్ణీత గడువులోపు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. రైతు భీమా దరఖాస్తు చేసుకోవడానికి వచ్చేనెల 5 తేదీ వరకు అవకాశం ఉంది. అర్హులైన రైతులు గడువులోగా దరఖాస్తు చేసుకొని పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా వ్యవసాయాధికారులు ఆయా గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

**అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలి : రామకృష్ణ, మండల వ్యవసాయాధికారి**

రైతు భీమా పథకంలో కొత్తవారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. అర్హులైన రైతులు పట్టా పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్స్ కాపీలతో ఆయా గ్రామాల ఏఈఓల దగ్గర వివరాలు నమోదు చేయించుకోవాలి. రైతుభీమా చేసుకున్న రైతు ఏ కారణం చేత అయినా మరణించిట్లయితే క్షేతస్థాయిలో విచారించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. ఆ రైతుకు నామినీగా ఉన్న వారి బ్యాంకు ఖాతాలో నేరుగా ఎల్ఐసీ వారు 10 రోజుల్లోనే రూ.5లక్షల భీమా సొమ్ము జమ చేస్తారు. దీనికి సంబంధించిన ప్రొసిడింగ్ కాపీని రైతు కుటుంబ సభ్యులకు అందజేస్తాం. పథకం ప్రారంభం నుండి ఇప్పటి వరకు 168 మంది రైతులు వివిధ కారణాలతో మరణించగా వారి నామినీలకు ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున రైతుభీమా డబ్బులను అందించాం.

# భారీ వర్షాలకు జరిగిన నష్టంపై సమీక్షా సమావేశం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**బతుకమ్మ వాగు పనులను, నీటమునిగిన పొలాలను వారు సందర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల నియోజకవర్గంలో జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే రిపోర్టు అందిన వెంటనే రెండు రోజుల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూస్తాం. ఇటీవల కురిసిన వర్షాల నివేదికను ఇప్పటికే అందించడం జరిగిందని తెలిపారు. దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ లైన్లను చాలా వరకు పునరుద్ధరించామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రాణానష్టం జరగలేదు, ఆస్తి నష్టం తక్కువగా జరిగింది. భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్పెషల్ ఆఫీసర్‌ని కూడా ప్రభు త్వం నియ మించింది. ఇలా యంత్రాం గాన్ని ఎప్పటి కపుడు అప్ర మత్తంగా చేయడం వల్ల నష్టాన్ని తగ్గించగలి గామన్నారు. ప్రతిపక్షాల ఉచ్చులో పడకూడదని విజ్ఞప్తి చేశారు. గతంలో ఎవరు కూడా ఈ నియోజ వర్గాన్ని పట్టించుకోలేదు. నియోజక వర్గంలో 18కి పైగా బ్రిడ్జిలు మూడు చెక్ డ్యామ్‌లు, కొత్త రోడ్లు నిర్మించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా వేల కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం. పచ్చదనంతో చెన్నూర్ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కళ్ళు మండి చిల్లర విమర్శలకు పాల్పడు తున్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో జరుగు తున్న అభివృద్ధి ప్రతిపక్షాలకు కనబ డటం లేదా.? వరదల సమ యంలో అండగా నిలవాల్సి న సమయంలో బురద రాజకీయాలు చేస్తున్నారు. కష్టకాలంలో అండగా నిలావాల్సి ంది పోయి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నిలిపిన ముఖ్యమంత్రి కేసిఆర్‌లపైన చిల్లర విమర్శలు చేస్తే నాలుక చీరెస్తాం ఒక దొంగ చేతిలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుంది. రైతులకు మూడు గంటల విద్యుత్ చాలు అని, రైతు బంధు ఎత్తేస్తామని ధరణిని రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుంది. దొంగ బుద్ధి, వక్రబుద్ధి ఉన్న కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మకండి. రైతు పక్షపాతి కేసిఆర్‌కి మద్దతుగా నిలవండని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చెన్నూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు..



## వరద ప్రభావిత ప్రాంతాలలో
# పూర్తిస్థాయి రక్షణ చర్యలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడిన వరద ప్రభావిత ప్రాంతాలలో పూర్తిస్థాయి రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సంచాలకులు హనుమంతరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశం మందిరలో జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, పంచాయతీ రాజ్ డిప్యూటీ కమీషనర్ జాన్ వెస్లీలతోకలిసి జిల్లాలోని 15 మండలాల ప్రత్యేక అధికారులు, నీటి పారుదల,వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లాలో చేపట్టివలసిన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడిన వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , ప్రజా రక్షణ కోసం అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నదులు, వాగులు ఉప్పొంగే ప్రదేశంలో వాహనదారులను, ప్రజలను అటు వైపు వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో సిబ్బందిని వంతెనలు, వాగుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో రహదారులు, కల్వర్టులు, మురుగు కాలువలు దెబ్బతిన్నందున మరమ్మతులు పనులకు వెంటనే చేపట్టిన త్వరగా పూర్తిగా చేసే విధంగా చర్యలు తీసుకోవానలి అధికారులను ఆదేశించారు.ప్రతీ మంగళవారం , శుక్రవారం డ్రైనే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతీ గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని , ప్రతీ గ్రా పంచాయతీ, మున్సిపాలిటిలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వంతెలను, వాగులు నదీ పరివాహక ప్రాంతాలలో బారికేడింగ్ ఏర్పాటు చేసి పోలీస్, రెవెన్యూ , పంచాయతీ రాజ్ శాఖల అధికారులు 24 గంటలు బందోబస్తు చర్యలు చేపటాట్టలని , ప్రజలు, పశువులు అటు వైపు వెళ్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఇల్లలోకి వరద నీరు చేరి దెబ్బతిన్న ఇండ్ల వివరాలను సేకరించాలని , మండల స్థాయి అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో అందుబాటులో ఉన్న విధులను వినియోగించి చర్యలు చేపట్టాలని తెలిపారు. దెబ్బతిన్న చెరువులు, గుండ్లు పడిన కాలువలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని , రైతులకు ఖరీఫ్ సాగునీరు అందేలా చర్యలు తీసుకో వాలని తెలిపారు. ఎలాంటి ప్రాణనష్టం , పశు సంపద నష్టం జరగ కుండా చర్యలు తీసుకోవాలని , రెస్క్యూ బృందాలను అందుబాటుఓల ఉంచాలని జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో ప్రజల సహాయార్థం కంట్రోల్ రూమ్ నం. 6304686505 ఏర్పాటు చేయడం జరిగిందని అత్యవర సేవల కోసం ప్రజలు సంప్రదించాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా అధికార యంత్రాంగం ఎళ్లప్పుడు అందుబాటులో ఉండి అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్‌డిఓ రాజేశ్వర్, ప్రత్యేక అధికారులు, వైద్య అధికారులు, నీటి పారుదల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులతో జర జాగ్రత్త

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**

**-వైరల్ ఫీవర్ అంటే ఏమిటి...? ఎలా సోకుతుంది, లక్షణాలు ఏమిటి?**

ఈ వైరల్ జ్వరాలు అకస్మాత్తుగా సోకుతాయి తీవ్రత కూడా ఎక్కువగానే ఉంటేంది ఒక్కోసారి 102 డిగ్రీల జ్వరం ఉంటుంది. ఇది గాలి ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్ని సార్లు శ్వాస నాళాల ద్వారా కూడా వ్యాపిస్తుంది కలుషిత నీరు త్రాగినప్పుడు కలుషితమైన ఆహారం తిన్నప్పుడు ఈ వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. ఇది సోకితే ఒళ్ళు నొప్పులు జ్వరం, నీరసం, నిస్సత్తువ, వికారం, తలనొప్పి, ఆకలి మందగించడం, గొంతు నొప్పి ముక్కు కారడం, దగ్గు చర్మంపై దద్దర్లు, ఉదరములో నొప్పి వంటి లక్షణలు కనిపిస్తాయని చెబుతున్నారు.

**-దీనికి ప్రథమ చికిత్స ఏమిటి?**




వైరల్ ఫీవర్‌కి సంబంధించిన లక్షణలు కనిపించినప్పుడు రోగికి నీళ్ల ఎక్కువగా తాగించాలి, తగినంత విశ్రాంతినివ్వాలి, తేలికపాటి ఆహారాన్ని ఇవ్వాలి. ముఖ్యంగా రోగి ఆందోళన చెందకుండా చూసుకోవాలి. ఈ వైరస్ నాశనం అవ్వడానికి కొత్తిమీరతో చేసిన టీ, మెంతి వాటర్ తాగించాలి.

**-ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రోగ, నిరోధక శక్తిని ఎలా పెంచుకోవాలి...**

వైరల్ ఫీవర్ త్వరగా వ్యాప్తి చెందుతుంది కాబట్టి ఆహారం షేర్ చేసుకోవద్దు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలి. బయటి ఆహారాన్ని మానేయాలి, వేడిగా ఉన్నప్పుడే ఆహాన్ని బుజించాలి, పరిశుభ్రతను పాటించాలి. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి నారింజ నిమ్మకాయలు, ఉసిరిలో సి విటమిన్ ఉంటుంది. అధిక ఫైబర్ ఉన్న బార్లీగోధుమ బియ్యాన్ని, తాజా పండ్లు పచ్చి కూరగాయలను ఎక్కువగా బుజించాలి. వర్షంలో వెళితే గొడుగు లేదా రేన్ కోట్లను తప్పనిసరిగా వాడాలి.

**-చిన్న పిల్లల విషయంలో మరీ జాగ్రత్తా....**

పిల్లలకు చాయ్ బిస్కెట్ సమోసా వంటివి, బయటతయారు చేసిన ఆహార పదార్ధాలు, ప్యాకేజ్ జంక్‌ఫుడ్ మాన్పించాలి. ఇంట్లో తయారు చేసిన స్నాక్స్‌ని తాజా పండ్లను, పాలు త్రాగే అలవాటు చేయాలి. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా చూడాలి.

# ఘనంగా పీర్ల పండుగ

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



పీర్ల పండుగను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మొహరం పండుగను పురస్కరించుకుని పట్టణంలోని పలు వీధుల గుండా పీర్లను అందంగా అలంకరించి ఊరేగించారు. మతాలకు అతీతంగా హిందూ ముస్లింలు ఏకమై పీర్ల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మొహర్రంను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ముస్లీం యువకుల ఆధ్వర్యంలో షర్బత్ పంపిణి చేశారు. ఈ సందర్బంగా ముస్లీం యువకులు మరియు మస్లీస్ నాయకులు ఎంపీ సల్మాన్ ఖానన, మొహ్మద్‌పాష, కశీఫ్ హాష్మీలు మాట్లాడుతూ ధర్మం కోసం, ప్రజల కోసం పోరాడేటప్పుడు ఎలాంటి త్యాగానికయైనా సిద్ధిపడాలన్నది మొహర్రం మాసం అందించే గొప్ప సందేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారీటి మరియు మస్లీస్ నాయకులు, శృబాజ్, అర్బాజ్, కైఫ్ షా, అయిమాన్, తమీమ్, సమీర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల అభివృద్ధికి కృషి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



పద్మశాలీల అభివృద్ధికి కృషిచేస్తానని నూతనంగా ఎన్నోకోబడిన పద్మశాలీ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల అంజనేయులు తెలిపారు. శనివారం పట్టనంలోని తన సిఆనంలో పద్మశాలీ మహిళా సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్బంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఐక్యత కోసం తనవంతు కృషిచేస్తానని తెలిపారు. సంఘం బలోపేతానికి అందర్ని కులుపుకొని వెళ్లేందుకు శాయశక్తుల కృషిచేస్తాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు ఇరుకుల్లా మంగ, మహిళా సంఘం అధ్యక్షురాలు రాంపల్లి విజయ్, ప్రధాన కార్యదర్శి చెన్నూరి సునీత, కోశాధికారి జంజరాల పుష్పలత, సభ్యులు వనమాల జయ, అనుమండ్ల సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### .. పంచాయతీరాజ్ డైరెక్టర్ హనుమంతరావు

చింతలమానేపల్లి, ప్రభాతవార్త :



భారీ వార్షలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ డైరెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం మండలంలోని దిందా,కేతిని ,గూడెం గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా గ్రామాల్లోని శానిటేషన్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా ర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భారీ వర్షాల కారణంగా వ్యాధులు ప్రభలే అవకాశాలున్నందున ఆ దశగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. భారీ వార్షాలు కురుస్తున్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు డీఆర్‌డిఓ కుటుంబరావు, డీఎల్పిఓ సురేష్, తహసీల్దార్ మస్కూర్ అలీ, ఎంపీడీఓ సత్యనారాయణగౌడ్, సెక్రటరీలు సునిల్, ఇస్తారి, సర్పంచ్‌లు , తదితరులు ఉన్నారు.

## రెండో రోజు రాకపోకలు బంద్

### .... పారిగాం వంతెనపై నిలిచిన నీరు

సిర్పూర్ (టి), ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వార్షలకు మండలం మీదుగా వెళ్లే ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. గంగ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సిర్పూర్ (టి) మాకిడి అంతరాష్ట్ర రహదారిలో హుడ్కిలి గ్రామ వద్ద లో లేవల్ వంతెన వరద నీటితో మురిగిపోయింది. వెంకట్రావ్‌పేట పోడ్స గ్రామాల మధ్య పెన్‌గంగా నదిపై ఉన్న హై లేవల్ వంతెన పై నుండి వరద నీరు పొంగి ప్రవహిస్తుండడంతో అధికారులు రాకపోకలు నిలుపు చేశారు. సిర్పూర్ నుండి కౌటాల, చింతలమానేపల్లి మండలాలకు వెళ్లే ప్రధాన రహదారిలో పారిగాం గ్రామ వద్ద వంతెన వరద నీటిలో ముగిపోవడంతో రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు రోజురోజుకు వరద ప్రభావం పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మహారాష్ట్ర ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటిని కిందికి వదలడంతో వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో రాత్రిబవళ్ళ తహసీల్దార్ రియాజ్‌అలీ, ఎస్ఐ దీకొండ రమేష్‌గౌడ్‌లు పర్యవేక్షిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వంతెనల వద్ద ఎవరు వెళ్లకుండా రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ఘనంగా మొహర్రం పండుగ వేడుకలు

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :** మహమ్మద్ ప్రవక్త మనవడు ఇమామ్ హుస్సేన్



బలిదానానికి ప్రతీక మొహర్రం పండుగను కుల మాతాలకు అతీతంగా గ్రామమంతా ఐక్యమత్యంగా నిర్వహించుకునే మొహర్రం పండుగను శనివారం కాగజ్‌నగర్ మండలం బారెగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆయా పనుల నిమిత్తం పట్టణాలలో వెళ్లిన వారు సంవత్సరాని ఒకసారి ఈ పండుగకు మాత్రం తమ సొంత గ్రామాలకు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి మొహర్రం పండుగను సంతోషంగా గడుపుకుంటారని వారు తెలిపారు. మొహర్రం పండుగ రోజు దప్పు వాయిద్యాలతో ఆటా పాటల నడుమ నృత్యాలు చూస్తూ ఊదు పొగలను వేస్తూ పీరీలను ఊరేగిస్తూ ఇంటింటికి వెళ్లి మొక్కులు చెల్లించుకుని మళ్లీ వచ్చే ఏడాది వరకు కోరిన కోరికలను తీర్చి పాడి పంటలను ఆయురారోగ్యాలను ప్రసాదించు అంటు భక్తులు మొక్కులు మొక్కుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మల్లేష్, దేవర వినోద్, సాజన్, నందయ్య, మెంగజి, రమేష్, తిరుపతి, అజయ్, పెంటు ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే చట్టం అందరి లక్ష్యం

### అంతర్జాతీయ విశ్లేషకులు మామిడి గిరిధర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ఒకే దేశం ఒకే చట్టం అందరి లక్ష్యం ఉమ్మడి పౌర స్మృతి కావలని అంతర్జాతీయ విశ్లేషకులు మామిడి గిరిధర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్లేకులు మాట్లాడుతూ మతాలు, సంస్కృతులు సమ్మేళనంగా ఉంటున్న దేశంలో అయా మతాలకు అనుగుణంగా ఉన్న పలు విధానలపై ఏకరూపత సాధించే దిశగా ప్రభుత్వం ప్రయత్నిసోందన్నారు. వివాహం విడాకులు దత్తత వారసత్వం విషయంలో ఒక్కో మతస్థులు ఒక్కో విధానాన్ని అవలంభిస్తున్నారని అన్నారు. అన్ని మతాలకు అతీతంగా మహిళల హక్కులను పరిరక్షిస్తు చట్టపరమైన రక్షణ కల్పించే దిశగా రుపొందిస్తున్న చట్టమే ఉమ్మడి పౌర స్మృతి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోర శ్రీనివాస్, భూమేష్, మారుతి, భాస్కర్, రమేష్, చారి కోడం రవి, రవీందర్‌నాయక్ తదితరులు, లగిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## ఆర్కే-1ఏ గని నూతన ఫిట్ కమిటీ ఎన్నిక

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు, పట్టణ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ అధ్యక్షతన ఏఐటియూసి కార్యాలయంలో ఆర్కే-1ఏ గని నూతన ఫిట్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అనంతరం అక్బర్ అలీ మాట్లాడుతూ ముందుగా నూతన ఫిట్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఏఐటియూసి యూనియన్‌ని బలోపేతం చేసి, వచ్చే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏఐటియూసి యూనియన్ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కష్టపడాలని కోరారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం, దాని అనుబంధ గుర్తింపు సంఘం టిబిజికెఎస్ అసమర్థత వలన సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. అలాగే గుర్తింపు సంఘం పదవి కాలం అయిపోయి దాదాపు 2సంవత్సరాల కాలం అయినప్పటికి ఇంకా టీబిజికెఎస్ గుర్తింపు సంఘంగా కొనసాగడం చట్ట విరుద్ధం అని అన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ఏఐటీయూసి ఆధ్వర్యంలో హైకోర్టుని ఆశ్రయించడం జరిగిందని మరోసారి గుర్తు చేశారు. హైకోర్టు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒకవేళ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు పెడితే బిఆర్ఎస్ అనుబంధ గుర్తింపు సంఘం టిబిజికెఎస్ ఓడిపోతుందని బయపడి ఎన్నికలు నిర్వహించడం లేదని మండిపడ్డారు. హైకోర్టు తీర్పు ప్రకారం ఎన్నికలు వెంటనే నిర్వహించాలని యాజమాన్యంని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ గోవింతుల రమేష్, ఆర్కే ఓసిపి ఫిట్ సెక్రటరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### .. ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్

దహెగాం, ప్రభాతవార్త :



గ్రామాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దహెగాం ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. మండలంలోని అయినం, బీబ్రా, బోర్లకుంట గ్రామ పంచాయతీలలో, జెండాగూడం గ్రామంలో శనివారం పారిశుద్య పనులను పరిశీలించారు. నీరు నిల్వ ఉన్న చోట స్ప్రే బ్లీచింగ్ పౌండర్ చల్లించారు. ఈ సందర్బంగా ఎంపీడిఓ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున నీరు నిల్ల ఉండి అందులో దోమలు పెరిగే అవకాశం ఉన్నందున నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయించాలని, ఎలాంటి వ్యాధులు ప్రభలకుండా చూసుకోవచ్చని గ్రామ పంచాయతీ సెక్రటరిలకు , ఆశా కార్యకర్తలకు సూచించారు. లోలేవల్ వంతెన, పెద్దవాగు వద్ద నీటి ప్రవాహంను పరిశీలించి, వాగులు, వంకలు, ఒర్రెల వద్దకు ఎవరు పోకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శుళు రాజేష్, మమత, సౌమ్య, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలోకి మీడియా, విద్యార్థి సంఘాలను రావద్దనడం అప్రజాస్వామికం

**-ఏఐఎస్బీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లిసాగర్ యాదవ్**

బెల్లంపల్లి, (ప్రభాతవార్త)

పాఠశాలల ఆవరణలోకి మీడియా విద్యార్థి సంఘాలు రావద్దని ప్రభుత్వం అనధికార నిషేధాన్ని, ఆంక్షలను తేవడాన్ని తీవ్రంగా వనయతిరే కిస్తున్నామని, విద్యాశాఖ ఆదేశాలు అప్రజా స్వామిక నిర్ణయమని ఏఐఎస్బీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లిసాగర్ అన్నారు. విద్యాసంస్థలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు నిర్వహించేది విద్యార్థి సంఘాలు అనే విషయాన్ని విద్యాశాఖ అధికారులు గుర్తించాలని, విద్యా సంస్థలలో అనేక సమస్యలు పెండింగ్‌లో



ఉన్నాయని వాటిని పరిష్కరించకుండా వాటిని బయటకు రాకుండా కప్పి పుచ్చుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. చాలా ప్రాంతాల్లో పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరాయని, నూతనంగా నిర్మించిన భవనాలు నాణ్యత లోపించి వర్షాలకు ఉరుస్తున్నాయని చుట్టూ చెత్తచెదారంతో పాములు వచ్చే పరిస్థితి ఉందని, మౌలిక వసతులు కనీస సౌకర్యాలు లేవని ఇలాంటి సమస్యలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తే అధికారులు ఇలాంటి తప్పుడు నిర్ణయాలు చేయడం అప్రజాస్వామికం అని విద్యాసంస్థలు ఉన్నన్ని రోజులు మీడియా విద్యార్థి సంఘాలు తప్పకుండా వస్తాయని విద్యార్థులు సమస్యలను వెలికితీసి పోరాటాలు చేస్తాయని, మీడియాను విద్యార్థి సంఘాలను పాఠశాల్లోకి రావద్దని నిర్ణయాన్ని ఆలోచనను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ అధికారులను అల్లిసాగర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వెంకటేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రకటించాలి

**వరదలు రాకుండా రాళ్ల వాగు పై కరకట్ట రఘునాథ్ వెరబెల్లి**

మంచిర్యాల, (ప్రభాతవార్త)

వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని రాళ్ల వాగు పై కరకట్ట నిర్మించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దివాకర్ రావు చేతకాని తనం వల్లనే మూడు సంవత్సరాలుగా మంచిర్యాల పట్టణానికి వరదలు వస్తున్నాయని అన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ ప్రతి ఏడాది పట్టణం మునుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వరదలు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం జిల్లా పై వివక్ష చూపడమే అవుతుందని అన్నారు. వరదలు రాకుండా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రతి ఏడాది కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో రామ్‌నగర్, ఎల్ఐసి కాలనీ, ఎన్‌టిఆర్ నగర్, పద్మశాలి కాలనీ ప్రజలు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బాధితులకు ఎలాంటి నష్ట పరిహారం చెల్లించడం లేదు. మంచిర్యాల వరద ప్రభావిత ప్రాంతాన్ని ముంపు ప్రాంతాలు గుర్తించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రకటించాలని వారికి ఇతర చోట భూములు చూపాలని అన్నారు. అదే విధంగా అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు తక్షణమే 10వేల రూపాయల సహాయం అందించాలని సర్వే చేసి పూర్తి నష్ట పరిహారం చెల్లించాలి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మరోకసారి వరదలు రాకుండా రాళ్ల వాగు పై



పాత మంచిర్యాల బ్రిడ్జి నుండి మాత శిశు కేంద్ర వరకు కరకట్ట నిర్మించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పోనుగోటి రంగారావు, పెద్దపల్లి పురుషోత్తం, తుల ఆంజనేయులు, బోయిని హరికృష్ణ, బోద్దున మల్లేష్, రాకేష్ రేణ్వా, ఆకుల సంతోష్, కువాడి సతీష్, పూదరి రామ్ చందర్, బల్ల రమేష్, అరెందుల శ్రీనివాస్, అశోక్, తిప్పని భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో ప్రచారం చేస్తున్న భారత్ బచావో వేదిక

మందమర్రి, (ప్రభాతవార్త)

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం మనువాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడుదాం. దేశంలో ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థ ఏర్పాటుకు కారణమైన అంబేద్కర్ రాజ్యాంగాన్ని లేకుండా చేసేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని భారత్ బచావో వేదిక జిల్లా ఇంచార్జి వి మనోహర్, జే.పోషం, ఎస్.లక్ష్మణ్, రాంబాబు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 30న ఆదివారం పట్టణంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్లో అంబేద్కర్ రాజ్యాంగం పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు సదస్సుకు హాజరవుతున్న వక్తలు తెలియజేస్తారని చెప్పారు. మనువాద మదోన్మాద శక్తులు హిందూయిజం పేరిట ప్రజల మధ్య సృష్టిస్తున్న ఆకృత్యాలు దాడులు రోజు చూస్తూనే ఉన్నామని చెప్పారు. ప్రజలు జీవించడానికి ఉపయోగపడినటువంటి కులాలు, మతాలు ఎవరి కోసం ఎందుకోసం అని ప్రశ్నించారు. అంబేద్కర్ అహర్నిశలు కష్టపడి రాజ్యాం గంలో ప్రజల కోసం పొందుపరిచిన



ప్రాథమిక హక్కులను కూడా కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో మంటలు మన కళ్ళముందే కనిపిస్తున్నాయని తెలిపారు. పట్టుమని పదిమందికి లేనటువంటి పెట్టు బడు దారులకు దేశ సంపదనంతా కట్టబెడు తున్నారని చెప్పారు. పాలకులు బడా కార్పొరేట్ పెట్టుబడి దారులకు రెడ్ కార్పొరేట్ వేస్తున్నారని చెప్పారు. సంపన్నులను మరింత సంపన్నులుగా పేదలను మరింత పేదలుగా తీర్చిదిద్దే అటువంటి పైశాచిక విధానాలుగా ప్రవేశపెడుతున్నారని తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాల ఎన్డీఏ పాలనలో బ్యాంకులను లూటీ చేసినటు వంటి పెట్టుబడిదారులు దేశం విడిచి విదేశాల్లో తలదాచుకునేలా చేసిందని చెప్పారు. రైల్వే రక్షణ విమానయం టెలిఫోన్, ఎల్ఐసి తదితర రంగాలను ప్రైవేటుపరం చేసిందని చెప్పారు. ప్రశ్నించే గొంతుల పై ఉక్కు పాదం మోపుతున్నారని తెలిపారు. బావ స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఉన్న రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవడంతో పాటు దేశాన్ని ప్రేమించే దేశభక్తులుగా అన్ని రాజకీయ పార్టీల ఇతర సంఘాల ఐక్యతతో భారత్ బచావో వేదికను తెలంగాణ ఉద్యమ నేత గాదె ఇన్నయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ సదస్సుకు విద్యార్థులు మేధావులు అన్ని ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా మార్కెట్లో ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా కుల సంఘాల నాయకులు సలాం కలీం పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు

లక్షెట్టిపేట, (ప్రభాతవార్త)

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సి పాలిటీ లోని అంగడి బజార్, గంపలపల్లి, ఇటిక్యాల, మండలంలోని అన్ని గ్రామాల్లో పీరీల పండుగ మతాలకు అతీతంగా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు, మహమ్మదీయుల ప్రధాన పర్వదినాలలో మొహర్రం ముఖ్యమైనది, హసన్, హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోక



తప్త హృదయాలతో జరుపుకునే కార్యక్రమమే పీర్ల పండుగ మొహర్రం. మొహర్రం పండుగనే "పీర్ల పండుగ" అని కూడా అంటారు. పీర్ అంటే మహాత్ములు, ధర్మనిర్దేశకులు అని అర్థం. ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ప్రతీకగా హస్తాకృతి కలిగిన రూపాలను తయారు చేసి వాటిని అలంకరించి, ఊరేగించి, పూజించే వాటిని పీర్లు అని పిలుస్తారు.

# మంచిర్యాల వార్త

## ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా శాశ్వత ఇండ్ల పట్టాల పంపిణి

బెల్లంపల్లి, (ప్రభాతవార్త)



బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి పట్టణంలోని31, 21, 23వ వార్డులో రెండవ విడుతగా సుమారు 13 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇండ్ల పట్టాలను అందజేసిన బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ శ్వేత, వైస్ చైర్మన్ సుదర్శన్ ఇతర ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీడియాను పాఠశాలల్లోకి అనుమతించకపోవడం సిగ్గుచేటు

**-ప్రభుత్వం మీడియా స్వేచ్ఛను హరిస్తుంది**

**-తోట్ల మల్లేష్ యాదవ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు**

మంచిర్యాల ప్రతినిధి, (ప్రభాతవార్త)





ప్రభు త్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమ స్యలను ప్రభుత్వానికి తీసుకెళ్లే మీడియాను ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శలల్లోకి అనుమతించ కూడదని సర్కులర్ జారీ చేయడం సిగ్గుచేటు అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్యలు ఒక ప్రకటనలో అన్నారు. మీడియాను అనుమతించకపోవడానికి పాఠశాలల్లో అంతలా ఏం జరుగుతుందని ప్రశ్నించారు. ఇదివరకే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టరీతిగా వ్యవహరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ అరకొర సౌకర్యాలతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తు న్నాయని అన్నారు. ఇప్పుడు మీడియాను పాఠశాలల్లోకి అనుమతించకపోతే వాళ్ల ఆగడాలు మితిమీరిపోయే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లోకి మీడియాను అనుమతించకపోవడానికి కారణమేంటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## వైభవంగా మొహర్రం వేడుకలల ముగింపు కార్యక్రమం

రెబ్బెన, (ప్రభాతవార్త)

పుంజుమేరగూడ(రెబ్బెన)లో మొహర్రం ఉత్స వాలకు శ్రీశ్రీ భూవమా తల్లి దేవస్థానం వేదికగా గత సంవత్సరాలం సంతానం కోసం ఓడి పట్టి, పిల్లలు కలిగినటువంటి వారు వారి పిల్లల పుట్టువెంట్రుకలు, మొక్కులు సమర్పించుకున్నారు. వచ్చిన భక్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి జరిగింది. జూలై 28న పెద్ద సరిగెత్తు నిర్వహించారు. 10వ రోజు మొహర్రం సందర్భంగా పీరీలను కత్తిదెబ్బ వేయగా అది చూచి గ్రామ ప్రజలు భక్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. అయితే ఈ సంవత్సరం మొహర్రం ఉత్స వాలు ఘనంగా ముగిసాయని అలాగే కందూరి ఆగస్టు 1వ తేదీన నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగస్వాములైన నికోడే శ్రీకర్ స్థాపకుడు, వినోద్ జైస్వాల్ ప్రెసిడెంట్, నికోడే శ్రీకాంత్, నిమ్మాజీ, భగవాన్, రాకేష్, వెంకటేష్, బొద్దు రాజు, సిద్దార్థ, సాయి కమిటీ సభ్యులుగా ఉన్నారు.

## రైతు సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని స్వయం కృషి రైతు సంఘ భవన నిర్మాణానికి శనివారం సర్పంచ్ సురేందర్ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటైన స్వయం కృషి రైతు సంఘం భవన నిర్మాణానికి స్థలం లేకపోవడంతో సమావేశాలకు ఇబ్బంది కలగకుండా జరిగిందని, అయితే స్థానిక సర్పంచ్‌ను సంఘం సభ్యులు కలిసి ప్రభుత్వ స్థలాన్ని ఇప్పించాలని కోరగా స్పందించిన సర్పంచ్ పోచమ్మ కాలనీలోని స్థలాన్ని కేటాయించి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కట్టపల్లవి, వార్డు సభ్యులు పీఏసీఎస్ ఛైర్మన్ కదం ప్రశాంత్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### - అధికారులు పంట పొలాలను పరిశీలించి నివేదికలు పంపాలి



బోథ్, ప్రభాతవార్త:

స్వయం కృషి రైతు సంఘం బోథ్ ఆధ్వర్యంలో శనివారం క్షేత్ర పర్యటన చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు పెద్ద ఎత్తున నష్టపోవడంతో సంఘం ఆధ్వర్యంలో స్వయంగా పంట పొలాలను పరిశీలించి, నష్టపోయిన రైతుల పొలాలను వెంటనే సర్వే చేసి ప్రభుత్వానికి అధికారులు నివేదికలు పంపాలని సంఘం అధ్యక్షులు మోహన్ రెడ్డి అన్నారు. సర్వేల ఆధారంగా ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. గత మార్చ్, ఏప్రిల్ మాసాలలో భారీ వర్షానికి నష్టపోయిన రైతులకు రెండవ, మూడో విడత పరిహారం ఇప్పటికీ అందక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకొని రైతు ప్రభుత్వం అనిపించుకోవాలన్నారు. స్వయం కృషి రైతు సంఘం ఎల్లప్పుడు రైతుల పక్షాన నిలబడి రైతులకు అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ యాదవ్, కట్ట భూమేష్, సంఘం సభ్యులు శేఖన్న, గణేష్, కదం ప్రశాంత్, లింగారెడ్డి, కుమ్మరి రాజు, సింగం రమణ, రావుల శంకర్, రాజారాం, సోమ శంకర్, రావుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నెల కావస్తున్న అందని పింఛన్

### - ఇంచార్జిగా ఉన్న పోస్ట్‌మెన్



వాంకిడి, ప్రభాతవార్త : వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామ పంచాయతీకి రెగ్యూలర్ పోస్టుమెన్ లేకపోవడంతో పింఛన్ దారులకు మరియు ఉపాధి హామీ కూలీలకు డబ్బులు అందక ఇబ్బందులు పడు తున్నారని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం రెగ్యూలర్ గా ఉన్న ఖిరిడి పోస్ట్‌మెన్ రిటైర్మెంట్ కావడంతో ఆసిఫాబాద్ మండలం గుండ ఇగ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పోస్ట్‌మెన్‌కి ఖిరిడి గ్రామానికి ఇంచార్జి ఇవ్వడం వలన సమయానికి పింఛన్, ఉపాధిహామీ డబ్బులు ప్రజలకు అందడం లేదు. నెల వరకు కూడా పింఛన్ రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే రెగ్యూలర్ పోస్ట్‌మెన్‌ను నియమించి ప్రజలకు పింఛన్ అందే విధంగా చూడాలని సీపీఎం పార్టీగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పింఛన్‌దారులు చంద్రయ్య, లక్ష్మయ్య, రామయ్య, మధుకర్, గంగుబాయి, శంకర్‌బాయి, లక్ష్మి పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన జడ్పీటీసీ

బోథ్, ప్రభాతవార్త:



మంత్రి హరీష్‌రావును హైదరాబాద్ తన కార్యాలయంలో శనివారం బోథ్ మండల జడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మండలంలోని నూతన తహసీల్దార్ భవన నిర్మాణం నిధులు మంజూరు గతంలో కోరడం జరిగిందని, జిల్లా అధికారుల సమాచార లోపంతో దానికి బదులుగా అధికారులు తక్కువ నిధులు మంజూరు చేశారని మంత్రికి విన్నవించారు. అదనుకు గాను మంత్రి హరీశ్‌రావు సానుకూలంగా స్పందించి పునసమీక్షిస్తాని చెప్పడం జరిగిందని, అలాగే గతంలో బోథ్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు గురించి చెప్పడం జరిగిందని, అయితే మంజూరైన డిగ్రీ కళాశాల ఇచ్చోడ మండలంలో ఏర్పాటు చేయడం వల్ల స్థానికవిద్యార్థులు పడతారని తెలియజేశారు. దానికి గాను మంత్రి విద్యాశాఖ అధికారులతో చర్చిస్తానని చెప్పడం జరిగిందనిన తెలిపారు. అలాగే రెవెన్యూ డివిజన్ ప్రక్రియ ప్రారంభించామని మండల కేంద్రంలో ఉన్నటువంటి సామాజిక ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఆయా పార్టీల అధ్యక్షులు మద్దతునివ్వాలని లేఖలు



బోథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేయాలని సమస్త బోథ పట్టణ ప్రజలు చేపట్టిన రిలే దీక్షలు 13రోజుకు చేరుకుంది. శనివారం దీక్షలో కూర్చున్నన సభ్యులు మాట్లాడుతూ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని, తరలిపోయిన కార్యాలయాలు తిరిగి వచ్చేలా చూడాలని, శిథిలా వ్యవస్థకు చేరుకున్న ఆయా కార్యాలయాల నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయా పార్టీల అధ్యక్షులు రెవెన్యూ డివిజన్‌కు తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని లేఖల్లో పేర్కొన్నారు.

## పులుల సంరక్షణపై విద్యార్థులకు వ్యాసరచనన పోటీలు

బోథ్, ప్రభాతవార్త:



అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బోథ్ మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి టి ప్రణయ్ మాట్లాడారు. పులుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, పులుల ఆవాసాలను దెబ్బతీయడం వాటితో ప్రమాదకరంగా ప్రవర్తిస్తే తప్ప వాటి వల్ల ఎలాంటి హానీ జరగదన్నారు. అటవీని నరకడం, అడవిని దహనం చేయవద్దని, వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని సూచించారు. విద్యార్థులకు పులుల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, ఇందులో ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఆత్రం సుందర్, వసతి గృహ వార్డెన్ మడావి జైతూ, పీఈటీ సురేందర్, ఫారెస్ట్ బీట్ అధికారి నాగరావ్, జాబీర్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## హైదరాబాద్ తరలివెళ్లిన మాలీ నేతలు



ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మాలీలకు ఎస్టీ హోదా కల్పించాలని తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భాన్ని పురస్కరించుకొని పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి విన్నవించడానికి అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే నేతృత్వంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాలీ నేతలు శనివారం ఉదయం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈసందర్భంగా సుకుమార్ పెట్కులే మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కిషన్‌రెడ్డి శాసనసభలో మాలీల పక్షాన నిలబడి జ్యోతిబాపూలే వారసులైన మాలీకులస్తులకు ఎస్టీ హోదా కల్పించాలని అసెంబ్లీలో డిమాండ్ చేయడంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించారని, ఆ తర్వాతనే తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. హైదరాబాద్ బయలుదేరిన వెళ్లిన వారిలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు విజయ్ వాడగురే, పటేల సంఘం అధ్యక్షుడు శెండే గంగారాం, ఆసిఫాబాద్ జిల్లా పటేల సంఘం అధ్యక్షుడు నారాయణశెండే, ఉమ్మడి జిల్లా నాయకులు డివిజ్ అధ్యక్షులు మెంగాజి గురునులే, కెరిమెరి మండల అధ్యక్షులు కావుడే తులసిరామ్, సీనియర్ నాయకులు కావుడే దత్తు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ముత్నూర్, మర్కగూడ గ్రామాలలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ శనివారం విస్తృతంగా పర్యటించారు. ముత్నూర్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లన పరిశీలించారు. ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం అక్కడి మర్కగూడ గ్రామానికి వెళ్లి ఇటీవలే మృతి చెందిన కాంబ్లే సోనాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణ ధ్రువీకరణ పత్రం కోసం మీద నుంచి త్వరగా పత్రాలు మున్సిపల్ కార్యాలయానికి ఇవ్వాలని ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ ఫోన్ చేసి కోరారు. అనంతరం మర్కగూడ, బుర్సన్, పటార్, గ్రామాలను కలిపే బ్రిడ్జి గత కొన్ని నెలలుగా తెగిపోయి ఉంది దాన్ని వెంటనే మరమ్మతులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ముకాడే ఉత్తమ్, పట్టన అధ్యక్షులు జహీర్ బాయ్, ఉట్నూర్ మండల అధ్యక్షులు అబ్దుల్ ఖాయం, కేస్లాపూర్ సర్పంచ్ మెస్రం నాగ్‌నాథ్, మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ సలీం, జితేందర్, గెడం భీమ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

బోథ్, ప్రభాతవార్త:

మండలంలోని పట్నాపూర్ గ్రామ పంచాయతీలోనిన అంతర్గత మురికి కాల్వల నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధుల నుంచి 2లక్షల నిధులు మంజూరు చేసి ప్రొసిడింగ్ కాపీని గ్రామస్తులకు జిల్లా కో ఆప్షన్ మెంబర్ తాహెర్ బిన్ సాలం అందించారు. వీరితో పట్నాపూర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పల్లె వెలుగులో టి9 - 30 టిక్కెట్ అమలు

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 27 నుండి అమలు చేస్తుంది. పల్లె వెలుగులో టి9-30 రాయితీ టిక్కెట్‌ను అందు బాటులోకి తెచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు అమలు చేస్తున్నారు. ఇంతకు ముందు టి9-60 టిక్కెట్ అమలు చేస్తుండగా ప్రయాణీకులకు ఆర్థిక భారం తగ్గించేందుకు తాజాగా టి9-30 టిక్కెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ టిక్కెట్‌తో ప్రయాణీకులకు ఎంతో ప్రయోజనం కలగనున్నందున ఆర్‌టిసి అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఈ టిక్కెట్‌కు రూ. 50 చెల్లిస్తే 30 కిలోమీటర్ల పరిధిలో రాను పోను ప్రయాణించే అవకాశాన్ని ప్రయాణీకులకు కల్పించారు. ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ఈ టిక్కెట్ చెల్లుబాటు అవుతుంది. పల్లె వెలుగు బస్ కండక్టర్ల వద్ద టిక్కెట్‌లు అందుబాటులో ఉంటాయి. సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే వారు టికెట్ ఇస్తారు. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణీకులందరికీ ఈ రాయితీ పథకం వర్తిస్తుంది. నిత్యం బస్సుల్లో వచ్చి వెళ్లే వారికి ఈ టిక్కెట్ ఎంతగానో ఉపయోగపడుతుంది. 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్న పక్క రాష్ట్రాలకు సైతం ఈ టిక్కెట్ వర్తిస్తుంది. ఈ టిక్కెట్‌తో ఒక్కొక్కరికి రూ. 10 నుండి 30 వరకు ఆదా అవుతుంది. టిక్కెట్ తీసుకున్న ప్రయాణీకులు తిరుగు ప్రయాణంలో రూ. 20 అదనంగా చెల్లించి ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌ల్లోనూ ప్రయాణించవచ్చు. ఈ మేరకు ఆర్‌టిసి అధికారులు ప్రయాణీకులకు టిక్కెట్ నియమ నిబంధనలపై అవగాహన కూడా కల్పించారు. ఏడు బస్ డిపోలు ఉన్నాయి. ఆయా డిపోల పరిధిలో ఈ నెల 27 నుండి ఈ టిక్కెట్‌ను అమలు చేస్తున్నారు. ఇంతకు ముందు టి9-60 టిక్కెట్‌ను పల్లె వెలుగు బస్సుల్లో అమలు చేశారు. మహిళలు, సీనియర్ సిటిజన్‌లకై ప్రవేశపెట్టిన ఈ టిక్కెట్‌ను ఈ నెల 27 నుండి పురుషులకు కూడా వర్తింపజేసేలా ఆర్‌టిసి సంస్థ నిర్ణయించింది. రూ. 100 చెల్లించి 60 కిలో మీటర్ల పరిధిలో రాను పోను ప్రయాణించవచ్చు. ఈ టిక్కెట్‌కు ప్రయాణీకుల ను ఒడి స్పందన లభించడంతో ఆర్‌టిసి సంస్థ మరో అడుగు ముందుకేసి టి9-30 టిక్కెట్‌ను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. దీంతో ప్రయాణీకులకు ఆర్థిక భారం తగ్గనుంది. గత మూడు రోజులుగా పల్లె వెలుగు బస్సుల్లో టిక్కెట్‌ను అమలు చేస్తున్నట్లు ఆర్‌టిసి అధికారులు పేర్కొన్నారు. వాటిని వినియోగంలోకి తీసుకువస్తే పల్లె వెలుగు బస్సులో ప్రవేశపెట్టిన టి9-30 రాయితీ టిక్కెట్ టి9-60 టిక్కెట్‌లకు ప్రయాణీకుల నుండి మంచి స్పందన లభిస్తుందని పలువురు పేర్కొంటు న్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా మహమ్మద్ హయాజ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా మహమ్మద్ నియమించినట్లు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారి చేసింది. కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న మహమ్మద్ గ్రేడ్ 1 కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా పోసింగ్‌ను పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ పనిచేసిన సమ్మయ్యను ప్రభుత్వం విటిడిఏ కార్యదర్శిగా నియమక ఉత్తర్వులు జారి చేశారు.

## మతసామరస్యానికి గుర్తింపుగా పీర్ల పండుగ జరుపుకోవాలి

ఎలిగేడు, ప్రభాతవార్త :



హిందూ, ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ మొహరం పండుగ అని ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్ రావు అన్నారు. శనివారం మొహరం పండుగ సందర్భంగా సుల్తాన్‌పూర్ గ్రామాల్లో పిరిల పండుగ ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొహరం పండుగ త్యాగనిరతికి సహనానికి గుర్తింపుకి హిందూ, ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ అన్నారు. సందర్భంగా ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన నల్ల

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన రాణవేణి రేణుక పూరి గుడిసెలో ఇటీవల కురిసిన భారీ కురిసిన వర్షాలకు నీళ్లు చేరి బియ్యం నిత్యవసర సరుకులు తడిసి ఇబ్బందులు పడుతు న్నారని అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహర్‌రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల ఆర్థిక సహాయం చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన మెచ కుమరమ్మకు 2000 ఆర్థిక సాయం అందించాడు. ఈ కార్యక్రమంలో గొల్లె భూమేష్, జూలపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ పాతకుల అనిల్‌లు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్

### - అభినందించిన ట్రాఫిక్ సిఐ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గోదావరిఖని బస్టాండ్ అడ్డాకు చెందిన ఆటో డ్రైవర్ బండి రాజు తన ఆటోలో ప్రయాణికుడు మరిచిపోయిన రూ. 20వేల మొబైల్ ఫోన్‌ను తిరిగి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు. ప్రయాణికుడు తన ఆటోలో మరిచిపోయిన మొబైల్ ఫోన్‌ను గుర్తించి ఆటో డ్రైవర్ బండి రాజు ట్రాఫిక్ పోలీస్‌కు వచ్చి ఎఎస్ఐకు తెలియజేయగా, ఇన్‌స్పెక్టర్ ఆదేశాలతో ఎఎస్ఐ మొబైల్ ఎవరిదో ఆచూకి తెలుసుకోగా కరీంనగర్‌కు చెందిన పూసాల రవిదిగా గుర్తించారు. రవి కరీంనగర్ నుంచి గోదావరిఖని బస్టాండ్‌లో దిగి ఆటోలో 5వ ఇంక్లయిన్‌లోని వారి బంధువుల ఇంటికి వెళ్లే క్రమంలో సెల్‌ఫోన్ ఆటోలో మరిచిపోయాడు. దీంతో రవిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఎఎస్ఐ మల్లేశం ఆటో డ్రైవర్ చేతుల మీదుగా మొబైల్‌ను తిరిగి అప్పగించాడు. నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్‌ను ఈ సందర్భంగా సన్మానించి, అభినందించారు.

## ఎస్ఐ శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పోత్కపల్లి ఎస్ఐ ఎన్ శ్రీధర్ ను సర్పంచ్ తిప్పారపు చిరంజీవి, బిజెపి మండల అధ్యక్షులు శనిగరపు రమేష్, బిజెపి సీనియర్ నాయకులు తాళ్ళపల్లి వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా శనివారం కలిసి శాలువాతో సన్మానించారు.

## 24వ రోజుకు చేరిన జీపి కార్మికుల సమ్మె

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల ప్రజాపరిషత్ కార్యా లయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో సమ్మె బాట పట్టి నేటికి 24వ రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ... మా సమస్యల పైన ప్రభుత్వానికి పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్మికుల సమ్మె సవరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 19500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేము గ్రామంలో డ్రైనేజీలలో దుర్గంధ వాసనలో పనిచేస్తున్న మాకు సరైన వేతనం మేము చేస్తున్న సమ్మె మా న్యాయమైన కోరికలు వెంటనే ప్రభుత్వం పరిష్కారం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మొహర్రం (పిరీల) పండుగలో పాల్గొన్న నల్ల మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి నియోజక వర్గంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం మొహర్రం (పిరీలు) పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ పండుగ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లింలు సోదరభావంతో మెదులుతూ ఒకరి సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుంటూ పండుగలను కలిసి మెలిసి జరుపుకోవడం ప్రపంచంలో ఒక్క భారత దేశంలోనే కనిపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, నల్ల ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు సాహితీ జ్ఞానపీఠం శిఖరం సినారె

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలగు సాహితీ జ్ఞానపీఠ శిఖరం సి నారయణ రెడ్డి అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయంలో సినారే 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల మారుముల హనుమాజిపేట గ్రామంలో జన్మించిన సినారే తెలుగు సాహిత్యంలో అనేక ప్రకియాల్లో రచనలు చేయడమే కాకండా అధునికాంధ్రా కవిత్వం ,సంప్రదాయలు, ప్రయాగాలు అను అంశంపై పరిశోధన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. తెలుగు సాహితీ జ్ఞానపీఠ శిఖరమని అన్నారు. నేటి యువ కవులు సినారె స్పూర్తిగా తీసుకోవలని సినారె కాంస్యా విగ్రహం పెట్టాడానికి మంత్రి కేటిఆర్ 10లక్షలు కేటాయించడం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జుకంటి జగన్నాథం, జనపాల శంకరయ్య, ఎలగొండ రవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసరవేణి పరుశరాం, చిటికెన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే చట్టం అందరి లక్ష్యం

### అంతర్జాతీయ విశ్లేషకులు మామిడి గిరిధర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ఒకే దేశం ఒకే చట్టం అందరి లక్ష్యం ఉమ్మడి పౌర స్మృతి కావలని అంతర్జాతీయ విశ్లేషకులు మామిడి గిరిధర్ అన్నారు. శనివారం పట్టణంలోని పంక్షన్ హాల్‌లో సామాజిక సమరసతా వేదిక ,ప్రజ్ఞాభారతి, తపస్ జిల్లా



శాఖల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్లేకులు మాట్లాడుతూ మతాలు, సంస్కృతులు సమ్మేళనంగా ఉంటున్న దేశంలో అయా మతాలకు అనుగుణంగా ఉన్న పలు విధానలపై ఏకరూపత సాధించే దిశగా ప్రభుత్వం ప్రయత్నిసోందన్నారు. వివాహం విడాకులు దత్తత వారసత్వం విషయంలో ఒక్కో మతస్థులు ఒక్కో విధానాన్ని అవలంభిస్తున్నారని అన్నారు. అన్ని మతాలకు అతీతంగా మహిళల హక్కులను పరిరక్షిస్తు చట్టపరమైన రక్షణ కల్పించే దిశగా రుపొందిస్తున్న చట్టమే ఉమ్మడి పౌర స్మృతి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోర శ్రీనివాస్, భూమేష్, మారుతి, భాస్కర్, రమేష్, చారి కోడం రవి, రవీందర్‌నాయక్ తదితరులు, లగిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాయికల్, ప్రభాతవార్త



ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కునేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీ చైర్మెన్ దావ వసంతసురేష్ అన్నారు. మండలంలోని చెర్లకొండాపూర్, ఇటిక్యాల, మూటపల్లి, కొత్తపేట్ గ్రామాలతో పాటూ ఒడ్డెర కాలనీల్లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బతిన్న చెరువులు, కట్టలు, ఇండ్లు, రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నష్టం జరిగిన రోడ్లు, చెరువులు, కట్టల విలువలు అంచనా వేసి ప్రభుత్వాని నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. తెగిపోయిన చెరువులు, గండి పడ్డ కల్వర్టులకు తాత్కాలికంగా మరమ్మత్తుల చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట గ్రంథాలయ చైర్మెన్ చంద్రశేఖర్‌గౌడ్, మండలా ధ్యక్షుడు కోల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మెన్ రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మెన్ మారంపల్లి రాణి, ఫాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్, సర్పంచ్‌లు సమంద్ల లావణ్యవేణు, రాజేశం, తిరుపతి, నర్సయ్య, చంద్రశేఖర్, నాయకులు సుఖేందర్, అనీల్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, రైతులున్నారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని విమర్శించుకోవడం మానుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని విమర్శించుకోవాలని మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జీవన్‌రెడ్డి ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తిగా భావించినప్పటికీ, వారికి ఉన్నత రాజకీయ అనుభవం, సామాజిక దృక్పథంతో బలహీనవ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పనతో పాటూ యువతకు బాసటగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సైతం పార్లమెంట్ నియోజకవర్గంలో బలహీన వర్గాలకు కనీసం రెండు సీట్లు కేటాయించే విధంగా దాదాపు 40సీట్లు కేటాయించాలని ఆలోచిస్తున్న తరుణంలో బలహీన వర్గాల పక్షాన నిలబడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మాజీ మున్సిపల్ చైర్మెన్ బోగ శ్రావణి కేవలం రాజకీయంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న జీవన్‌రెడ్డిని సమర్థించాల్సింది పోగా, విమర్శించడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంజ రఘువీర్, పోతునాక మహేష్, పోతుగంటి శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల పరిశీలన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఇటీవల పట్టణంలో కురిసిన భారీ వర్షానికి నిరాశ్రయులైన, ముంపు ప్రాంతాలను కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల సుజిత్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వాగు పరిసర ప్రాంతాలైన హైదర్‌గూడ, బెండపల్లి, అర్షత్‌పుర, గంగపేట్, మహమ్మదియాపుర, అంబేద్కర్‌నగర్, ముబిన్‌పుర, సాయిరంపుర, హాజీపుర కాలనీలో ప్రజలు భారీ వర్షాలతో నానా ఇబ్బందులు పడ్డారన్నారు. వర్షాభావ పరిస్థితులున్నాయి, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన అధికారులు, ముందస్తు వరద ప్రమాద ప్రజలకు ఎందుకు సమాచారం ఇవ్వలేదన్నారు. జల దిగ్బంధంలో సుమారు 8వార్డులుండి తీవ్ర అవస్థలు పడి మూడు రోజులు గడుస్తున్న ఎమ్మెల్యే, ఎంపీలు ముంపు ప్రాంతాల్లో పర్యటించకపోవడం సరికాదన్నారు. ఆయన వెంట మాజీ కౌన్సిల్ సోగ్రాబీ, నాయకులు అక్బర్, రజియొద్దీన్, నారాయణ, అబ్బు, ఆసిఫ్, రహమాన్, ఉమర్, ఫక్రోద్దీన్, రహీంపాషా, వాసిద్, ఫైసల్, ఫిరోజ్, హబీబ్, ముజ్జు, రాజు, శివ, గంగాదర్, రాజేందర్, నరేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం, మల్యాల గ్రామానికి చెందని మామిడి కొమురయ్య అనే రైతు ఎడ్లు గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి మల్యాల శివారులో ఉన్న నక్కల వాగు భారీ వరద ఉధృతికి వరదలో కొట్టుకు పోయాయి శనివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మామిడి కొమురయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యని అందించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పులి ఇంద్రసేనారెడ్డి, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో ఎమ్మెల్యే పర్యటన

రాయికల్, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు వద్ద గల అలుగుల బ్రిడ్జి, మత్తడి చెడిపోగా తక్షణమే మరమ్మత్తులు చేయాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని పలు వార్డుల్లో తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అధైర్యానికి గురి కావద్దని, వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మెన్ గండ్ర రమాదేవి, మార్కెట్ కమిటి చైర్మెన్ మారంపల్లి రాణి, కౌన్సిలర్లు ఎలిగేటి లతికఅనీల్, మహేష్‌గౌడ్, అజ్వారి బేగం, సాయికుమార్, మహేందర్, నాయకులు బర్కం మల్లేష్, రామూర్తి, బాబా, చింటూ, సోహెల్, కోల శ్రీనివాస్ శ్రీను, మల్లారెడ్డి, రాజరెడ్డి, సుఖేందర్, మహేశ్వర్‌రావులున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతుగా కొప్పుల మహేష్

ఎలిగేడు, ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్మిక సంఘాలు గత 24 రోజుల నుండి గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె న్యాయమైందని తమ హక్కులను నెరవేర్చాలని, జీవో నెం, 51 ని సవరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నెం 60 ప్రకారం క్రమబద్దీకరణ చేయాలి. గ్రేడ్ల వారిగా వారికి నెలసరి పారితోషకం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కరోనాలాంటి విపత్కర సమయంలో తమ ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహించిన పంచాయతీ సిబ్బంది సేవలు వెల కట్టలేనివన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికార పార్టీ నాయకులు కార్మికుల సమ్మెకు మద్దతు పలికి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి కార్మికుల విధుల్లో చేరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాచాపూర్ ఉపసర్పంచ్ గండు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మీ ఆలయంలో జిల్లా న్యాయమూర్తి పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అధిక శ్రావణ మాసం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.నీలిమ కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ముం దుగా జడ్జికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందించారు. అనంతరం అమ్మవారి గాజులు, చీర, ఒడి బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బూరుగు రామస్వామిగౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రాజేంద్రప్రసాద్, ఎస్సై రాజ్‌నాయక్, అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, తిరుకోవెల ప్రసాద్, చిలుక గంగాధర్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

కోరుట్ల, ప్రభాతవార్త



మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం పండుగ నిలుస్తుందని, కుల, మతాలకతీకంగా మొహర్రం వేడుకలను పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. తొమ్మిది రోజుల పాటూ ఘనంగా వేడుకలను నిర్వహించుకొని చివరి రోజు స్థానిక శ్రీవేంకటేశ్వర ఆలయం నుండి గాంధీరోడ్ మీదుగా పీరీలను డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకురాగా, చిన్నాపెద్దా తేడా లేకుండా ప్యాలాలు చల్లి, కుడకలు పేర్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పులి వేశధారణ వేసిన యువకులు పీరీల వద్ద నృత్యాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మద్దుల చెరువు ప్రాంతంలో పీరీలను నిమజ్జనం చేశారు.

## చనిపోయిన మహిళ కుటుంబానికి పరిహారం అందించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు నష్టపరిహారంతో పాటూ గోడ కూలి చనిపోయిన మహిళ కుటుంబానికి రూ. 15లక్షల పరిహారం అందించాలని కోరుట్ల బీజేపీ పట్టణా ధ్యక్షుడు దాసరి రాజశేఖర్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వరద నీటితో కొట్టుకుపోయిన రోడ్లను, మురికి కాల్వలను యుద్ధ ప్రతిపాదికన వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుట్ల మున్సిపల్ చైర్మెన్‌ను పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. వర్షాలు పడుతున్నప్పుడు ప్రజలు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి నిరసనలు చేస్తామని హెచ్చరించారు.

## స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్, ప్రభాతవార్త

పట్టణంలో చిన్నజీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జీఎంఆర్. వరలక్ష్మీ, ప్రతిమ ఫౌండేషన్‌లు సంయుక్తంగా నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఎలక్ట్రికల్ హౌజ్ వైరింగ్, మహిళా కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ వంగ గీతారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువత కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చేందుకు ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ అనంతరం ఉద్యోగ సహాయతను వినియోగించుకొని పనిలో నైపుణ్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఆర్గనైజర్లు నాగిరెడ్డి రఘుపతి, శ్యామల, వర్షిని, జీఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు సంస్మరణ వారోత్సవాలు

## పలు అంక్షాలు విధించిన, రామగుండం పోలీస్ కమిషనరేట్

వేమనపల్లి, ప్రభాతవార్త

ఈ నెల 28 నుంచి, ఆగస్టు 03 వరకు మావోయిస్టు సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్, పరిధిలోని మంచిర్యాల జిల్లా నిల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లంపల్లి గ్రామంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జైపూర్ ఏసిపి మోహన్, చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్ఐలు తన సిబ్బందితో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి, ఇళ్లను సోదాలు చేశారు. వాహన పత్రాలు సరిగా లేని 18 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలను సీజ్ చేశారు. ఈ సందర్బంగా చెన్నూర్ రూరలన సీఐ విద్యాసాగర్ మావోయిస్టు సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. యువకులు సంఘ వ్యాద్రోహ శక్తులకు సహకరించవద్దని, మావోయిస్టు



సంస్మరణ వారోత్సవాల సందర్భంగా కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమంలో భాగంగా కల్లంపల్లి గ్రామంలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. ప్రజలకు రోణ, భద్రత కల్పించడమే పోలీసులు ధ్వేయమాన్నరు. ఎవరైనా ఆపదలో ఉంటే డయల్(100)కు సమాచారం అందించాలన్నారు. మావోయిస్టుల ప్రలోభాలకు లొంగకుండా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజలు అసాంఘిక శక్తులకు సహక రించవద్దన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటిఎం, ఓటిపి వివరాలను చెప్పోద్దన్నారు. గ్రామాల్లో ఈనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, గ్రామంలోకి ఎవరైనా కొత్తవారు వస్తే ఆశ్రయం ఇవ్వద్దన్నారు. మావోయిస్టుల ప్రలోభాలకు ఆకర్షితులు కావద్ద న్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని, ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో నీల్వాయి



ఎస్ఐ సుబ్బారావు, కోటపల్లి ఎస్ఐ సురేష్, సిబ్బంది ఉన్నారు.

# అప్రజాస్వామ్య బద్దంగా విద్యాశాఖ నోటీసులు

**-సమస్యలు పరిష్కారం చేయకుండా బయట వ్యక్తులు రావొద్దని నోటిసులు ఇవ్వడం సరికాదు**

**-ఎక్కడ సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రశ్నించోద్దని నిర్భధం**

**-తక్షణమే నోలీసులు వెనక్కి తీసుకోవాలి, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తాం**

**-ఏఐఎఫ్డిఎస్ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్**

**-సబ్బని రాజేంద్రప్రసాద్ ఎఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో, కేజీబివిలో, మోడల్ స్కూల్స్ లోకి డిఇవో అనుమతి లేకుండా లోపలికి రావడానికి అనుమతి లేదని విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని ఎఐఎఫ్డిఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి 2నెలలె అవుతున్న ఇప్పటికి యూనిఫామ్ ఇవ్వలేదు, ఆశ్రమ పాఠశాలలో, కెజిబివిలు పాఠ్యపుస్తకాలు రాలేదు, మధ్యాహ్నం భోజనం నిధులు లేవు, టీచర్ పోస్టులు భర్తీ లేదు.స్కావెంజర్స్ లేరు, ఇన్ని సమస్యలు ఉంఏ పరిష్కారం చేయకుండా సమస్యలు గురించి తెలుసుకుని పోరాడేవారిని రావోద్దని ఆంక్షలు పెట్టడం సమంజసం కాదన్నారు. సాక్షత్తు సిఎం గచ్చిబౌలి బాలికల పాఠశాల గురించి వివరించి టాయిలెట్స్ లేకపోవడంతో కొన్ని నిధులు పెట్టి మరమత్తులు చేశారు. అలాంటి దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. కెజిబివిలను కళాశాలకు అప్గ్రేడ్ చేసి కనీసం భవనాలు లేకుండా పాఠశాలలోనే తరగతులు, డారెమ్టరి నిర్వహిస్తున్న ఈ దేవసేన ఎక్కడ పర్యటించలేదు.కనీసం పట్టించుకున్న సందర్భం లేదు. మోడల్ పాఠశాలలో కనీసం టీచర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. అదే కాకుండా ఒకే ఉపాధ్యాయుడు ఉన్నటువంటి పాఠశాలలో కోకొల్లలుగా ఉన్నాయి. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్య మైన చదువులు అందడం లేదు. ఈ సమస్యలు పరిష్కారం చేయరు. కాని నిర్బందాలు





పెట్టి పోరాడే వారిని మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. 24వేల టీచర్స్ పోస్టులు భర్తీ లేదు, 30లక్షల మందికి మధ్యాహ్న భోజనం నిధులు పెంచలేదు, కెజిబివిలలో సరైనా సదు పాయాలు కల్పన ఉండదు, టాయిలెట్స్, బాత్రూమ్స్ నిర్మాణం ఉండదు. మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి పేరుతో వచ్చిన నిధులు గుత్తేదారులు యధేచ్ఛగా బిల్లులు పెట్టి దోచుకుంటుంటే చోద్యం చూస్తున్నారు. తప్ప కనీసం విచారణ లేదు. విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన తక్షణమే మన ఊరు, మన బస్తీ, మన బడి పేరుతో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి. ఈ మధ్యనే విడుదల అయినా పిజీఐ రిపోర్ట్ నివేదికలే చెబుతున్నాయని తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ది ఎలా ఉందో తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమంలో ఇలానే నోటిసులు ఇచ్చి, సర్క్యూలర్స్ జారీ చేస్తే తెలంగాణ రాష్ట్రం సాధించే వారమా మరి తెలంగాణ వచ్చిన తర్వాత అప్రజాస్వామిక చర్యలు ఎందుకు అని తక్షణమే ఈ చర్యలు విద్యాశాఖ వెనక్కి తీసుకోవాలని ఎఐఎఫ్డిఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. లేకుంటే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము

# అవసరమైతే తప్ప బయటకు రావద్దు

ఆసిఫాబాద్ రూరల్ రూరల్, ప్రభాతవార్త :



వరదల సమయంలో కాలువలు, వాగులు, వంకలు, నదులను దాటే ప్రయత్నం చేయొద్దని, చెరువులు, గుంతతో దిగొద్దని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు సూచించారు. శనివారం ఆసిఫాబాద్ మండలంలోని తుంపల్లి గ్రామం మొరంవాగు వంతెనను ఎమ్మెల్యే పరిశీలించారు. వాగులో గల్లంతైన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా దెబ్బతిన్న వంతెనలు, రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వరదలు వచ్చే ప్రమాదం ఉందదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, మాజీ ఎంపిపి బాలేష్గౌడ్, తహసీల్దార్ రామోహన్రావు, ఎంపీడీఓ శశికళ, సర్పంచ్ వరలక్ష్మి, వినోద్, ఎంపిఓ ప్రసాద్, మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# దహెగాంలో అంతర్జాతీయ పులుల దినోత్సవం

దహెగాం, ప్రభాతవార్త :



అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా దహెగాం మండలంలోని గిరవెల్లి, గెర్రె, లోహ గ్రామాలలో అటవీశాఖ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామా లలో ర్యాలీ నిర్వహించారు. అడవులు, వాటి ఉప యోగం, పులుల సంరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్స్ రవిబాబు, బీట్ ధికారులు, ఎనిమల్స్ ట్రాకర్స్, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# పోయిరా హస్సేన్ పోయిరావయ్య

**-జల్తా రోజు చావు వేషం ప్రత్యేక గుర్తింపు**

**-పీరీలను దర్శించుకున్న వేలాది భక్తులు**

**-ఆడుతూ పాడుతూ నృత్యాలు చేస్తూ పీరీలను వీడ్కోలు పలికిన భక్తులు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



గత పది రోజుల నుంచి తలమడుగు మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో మతసామరాస్యానికి ప్రతికైన మొహరం పండుగ వేడుకలను కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా మొహరం వేడుకలను పురస్కరించుకొని చివరి రోజు జల్తా సందర్భంగా శనివారం స్థానికులే కాకుండా జిల్లా నలుమూలల నుంచి కాకుండా పక్కన్న మహారాష్ట్ర పలు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరరై హస్సేన్ హుస్సేన్లను దర్శించుకున్నారు. అనంతరం వారి మొక్కులను తీర్చుకున్నారు. తలమడుగులో మొహరం పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం జల్తా రోజు ఉదయం చావు వేషాన్ని తీసుకురావడం ఆనవాయితీగా ఈ ఏడాది కూడా ఉదయం వేషాన్ని తీసుకొచ్చారు. ఎన్నడూ లేనివిధంగా వేలాది సంఖ్యలో ఈ వేషాన్ని చూడటానికి భక్తులు హాజరయ్యారు. గ్రామ యువకులు, గ్రామస్తులు పీరీలా ముందర డబ్బుల తప్పుల నడుమ నృత్యాలు చేస్తూ చీకలు వేస్తూ విజిల్లు వేస్తూ అచ్చాయిదూలా అచ్చాయిదూల అనే నినాదాలు నింగి నుంచి ఆకాశాన్ని అంటే ఎలా నినాదాలను పోరెత్తించి ఘనంగా వీడ్కోలు పలికి వచ్చే ఏడాది వరకు గ్రామస్తులందరిని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంచి హస్సేన్ హుస్సేన్ ఆశీస్సులు మాకు ఎప్పుడూ ఉండాలని ఆ భగవంతున్ని గ్రామస్తులు కోరుకున్నారు.

# కోతకు గురైన పంటలు, కల్వర్టులను పరిశీలించిన ఎంపీ సోయంబాపురావు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని వడగామ్, పాటగూడ, హీరపూర్ గ్రామాల్లో శనివారం జిల్లా ఎంపీ సోయం బాపురావు పర్యటించారు. భారీ వర్షంతో వరద నీటి కారణంగా కోతకు గురైన పాటగూడ బ్రిడ్జి గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఫోన్లు మాట్లాడి కోతకు గురైన రోడ్లు, కల్వర్టు పనులను వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలకు రోడ్డు సమస్య లేకుండా చూడాలన్నారు. పాటగూడ బ్రిడ్జి మరమ్మతులకు ఎంపీ నిధుల నుంచి 73లక్షలు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి ముత్నూర్ గ్రామాన్ని సందర్శించారు.ఆదివాసీ పెద్దలతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా వరద నీటితో రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు కోతకు గురై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కోతకు గురైన రోడ్లు, కల్వర్టులను మరమ్మతులు చేయించాలని సూచించారు. ఈకార్యక్రమంలో తొడసం నాగోరావ్, ఆయా గ్రామాల ప్రజలు తొడసం ఇస్రు, మారుతి పాల్గొన్నారు.

# సవారీ షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండలంలోని కుచులాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సవారీ షెడ్ను శనివారం ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం హస్సేన్ హుస్సేన్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి పీరీలను దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోహితి ప్రభ దేవరావు, మండల కన్వీనర్ వెంకటేష్, దూస సంతోష్, గీసా మల్లయ్య, గంగారెడ్డి, జనార్ధన్, సదాశివ్తో పాటు తదితరులు పాల్గొన్నారు.